## క్లుప్తంగా

### ఓటర్ల జాబితా పరిశీలించాలి


ఎన్నికల అధికారులతో మాట్లాడుతున్న నియోజక వర్గ ఇన్‌చార్జ్, ఆమంచి కృష్ణమోహన్

పర్చూరు (చినగంజాం): పర్చూరు నియోజక వర్గ ఓటర్ల జాబితాను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని నియోజక వర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ అధికారులను కోరారు. బుధవారం పర్చూరులో మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ రోల్ అధికారి వెంకట నారాయణ ఇతర అధికారులతో ఆయన కలిసి మాట్లాడారు. పర్చూరు ఓటర్ల జాబితా విషయమై ఫారం 7 దరఖాస్తులు, మార్పులు, చేర్పులు గురించి పరిశీలన చేయాల్సిందిగా కోరారు. తహసీల్దార్ కె. సంధ్య శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### రోటరీ తాత్కాలిక అధ్యక్షుడుగా శ్రీనివాసరావు


అధ్యక్షుడుని దుశ్శాలువాతో సత్కరిస్తున్న సభ్యులు

అద్దంకి: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ తాత్కాలిక అధ్యక్షుడుగా మాలాది శ్రీనివాసరావును సభ్యులు ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీకృష్ణ ఆస్ట్రేలియా వెళ్లడంతో బుధవారం శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. సభ్యులు దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సెక్రటరీ చప్పిడి వీరయ్య, కోశాధికారి కొల్లా భువనేశ్వరి, అద్దంకి లెవీ ప్రసాద్, సంది రెడ్డి శ్రీనివాసరావు, పీఎల్‌వీ నరసింహారావు, అశహరి హరి, పూర్ణచంద్రరావు, నర్ర శ్రీలక్ష్మి, ఊటుకూరి రామకోటేశ్వరరావు, చామర్తి గురుశేఖర్, చుండూరి మురళీ సుధాకరరావు, తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మాట తప్పని సీఎం జగనన్న


గుంటుపల్లిలో డిస్‌ప్లే బోర్డు ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్


జరుబులవారిపాలెంలో పథకాలు వివరిస్తున్న సర్పంచ్, ఈఓపీఆర్డీ

బల్లికురవ: ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చి మాట తప్పని జగనన్నను రెండోసారి గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం గుంటుపల్లి సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా, డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. బాపట్ల జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, సర్పంచ్ యం. కృష్ణకుమారి, జేసీఎస్ అధ్యక్షుడు నరేష్, పీఆర్ ఏఈ హనుమంతరావు, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, యం. శివన్నారాయణ, అశోక్, చల్లగుళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

జరుబులవారిపాలెం (కారంచేడు): రాష్ట్రంలోని పేద ప్రజలకు ప్రస్తుతం అందిస్తున్న జగనన్న సుపరిపాలనే మళ్ళీ ప్రజలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ మాదాసు కుమారి అన్నారు. బుధవారం జరుబులవారిపాలెం సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. పార్టీలు, ప్రాంతాలు, కులాలు, మతాలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా పాలన సాగుతోందన్నారు. ఈఓపీఆర్డీ రమేష్‌బాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చినగంజాం: మండలంలోని పల్లెపాలెం పంచాయతీ సచివాలయం పరిధిలో బుధవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సచివాలయం ప్రాంగణంలో ఇప్పటి వరకు పథకాల నిధులు విడుదలకు సంబంధించిన వివరాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. గ్రామంలోని వీధివీధినా తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ , ప్రజలకు కరపత్రాలను పంచి పెట్టారు. ఎంపీడీఓ కె. స్వరూపరాణి, ఈఓపీఆర్డీ ఎస్. వేణు, సర్పంచ్ సైకం మణి, ఎంపీటీసీ కొండూరి గోవింద్, కేవీ సుబ్బారావు చౌదరి, కేవీరెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్ పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని క్లస్టర్ -2 హైయర్‌పేట సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది లబ్ధి పొందారన్నారు. రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జులు కోలా శివ, దాసరి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖ సురేష్, వాసిమల్ల వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు గోలి స్వాతి, గోలి జగదీష్, బత్తుల అని, కంపా అరుణ్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, షేక్ సుభాని, యాతం మేరిబాబు, మామిడాల సుబ్బారావు, డీఈ ఐసయ్య, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అలానే చీరాల రూరల్ మండలం తోటవారిపాలెం-1 సచివాలయం పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని పూసపాడులో బుధవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగన్నరేళ్ళలో అందించిన పథకాల లబ్ధి గురించిన డిస్‌ప్లే బోర్డును సచివాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, సర్పంచ్ పి. రమాదేవి, రాంబాబు, ఎంపీటీసీ కంకట శ్రీలక్ష్మి, బడుగు సతీష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావు, ఎస్. రాఘవరావు, కంకట రాజ్‌కుమార్, పుల్ల నాగేశ్వరరావు, పుల్లా వెంకట్రావు, రామదాసు, బ్రహ్మానందం, నీలకంఠం శివ, నాగేశ్వరరావు, కంకట వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.


పల్లెపాలెంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు


తోటవారిపాలెంలో మాట్లాడుతున్న గవిని శ్రీనివాసరావు


పూసపాడులో ప్రభుత్వ పథకాల కరపత్రాలను ప్రజలకు పంచుతున్న నాయకులు

# అగ్ని ప్రమాద బాధితులకు భరోసా


వాడరేవులో ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల టౌన్: అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన మత్స్యకార బాధిత కుటుంబాలు అధైర్య పడవద్దని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. కొద్ది రోజుల క్రితం మండలంలోని వాడరేవు పంచాయతీలో మత్స్యకారులకు చెందిన మూడు ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నికి ఆహుతయ్యాయి. గృహోపకరణాలు, నగదు, వేట సామగ్రి కూడా అగ్నికి ఆహుతి కాగా ఘటనలో సుమారు రూ.8.5 లక్షల ఆస్తి నష్టం జరిగింది. తాము కట్టుబట్టలతో మిగిలామని భాదితులు ఎమ్మెల్యే ముందు వాపోయారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, నాయకులు అక్కల శ్రీనివాసరెడ్డి, వీఆర్వోలు, సచివాలయాల ఉద్యోగులున్నారు.

**రోడ్డు నిర్మాణాలు వేగవంతం చేయండి**

చీరాల: పట్టణంలోని మసీదు సెంటర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. బుధవారం మసీదు సెంటర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులును పరిశీలించారు. త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి.అమృతపాణి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు కంపా అరుణ్, గుంటూరు ప్రభాకరరావు, కలవకూరి యానాదిరావు, గొట్టిపాటి ఎబినేజర్, తోకల అనిల్, పార్టీ నాయకులు కోలా శివ, కోడూరి ప్రసాద్‌రెడ్డి, మల్లి రామకృష్ణ, దామర్ల శ్రీకృష్ణ, మున్సిపల్ డీఈ ఐసయ్య, ఏఈ కట్టా రవి, సిబ్బంది పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

# హెల్త్ సెంటర్‌లో సంపూర్ణ సేవలు

జె.పంగులూరు: బూదవాడ హెల్త్ సెంటర్ సిబ్బంది బుధవారం చిన్నారులకు టీకాలు వేశారు. హెల్త్ సెంటర్ పరిధిలో మొత్తం 12 మంది బాలింతలు, 26 మంది గర్భిణులు, ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులు 180 మంది కిషోర్ బాలికలు 172 మంది ఉన్నట్లు సచివాలయ ఏఎన్ఎం కట్టా జ్యోతి తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రస్తుతం వ్యాక్సిన్ వేస్తున్నామని, ఈ వ్యాక్సిన్ ద్వారా పసిపిల్లలకు సంక్రమించే అనేక రకాల వ్యాధులు దూరం అవుతాయన్నారు. స్కూల్ పిల్లలకు ఐరన్ మాత్రలు అందిస్తూ, హెచ్‌బీ టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న కంటి వెలుగు పథకం ద్వారా చిన్నపిల్లలకు కంటి పరీక్షలు నిర్వహిస్తూ అందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తున్నామని తెలిపారు. నెలకు రెండు సార్లు 104 వాహనం గ్రామానికి వస్తుందని, వాహనంలో ప్రతి నెలా రెండో శుక్రవారం, నాలుగో శనివారం వస్తుందని తెలిపారు. సీహెచ్ఓ ఎండ్లూరి స్వప్నలత మాట్లాడుతూ సబ్ సెంటర్ పరిధిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధులు గుర్తించి అందుకు అవసరమైన వైద్యం అందిస్తున్నటు తెలిపారు. ప్రస్తుతం సబ్ సెంటర్ నందు 67 రకాల మందులు ఉన్నాయని వాటిలో 14 రకాల డయాస్టిక్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వైద్యం ఖరీదు అయిపోతున్న ఈ రోజుల్లో వైద్యాన్ని గ్రామీణ ప్రాంతంలో ప్రజల ముంగిటకు తీసుకొచ్చి, అన్ని రకాల వైద్య సేవలను అందిస్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


బూదవాడలో చిన్నారికి వాక్సిన్ ఇస్తున్న వైద్య సిబ్బంది

# కుల గణనలో అలసత్వం వద్దు


కారంచేడులో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న మాస్టర్ ట్రైనర్ ప్రద్యుమ్నకుమార్


బల్లికురవలో కులగణనపై శిక్షణ

చీరాల టౌన్: ఈనెల 27 నుంచి డిసెంబర్ 4 వరకు చేయనున్న కులగణనను వలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో కె.నేతాజీ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కులగణనపై రెండో రోజు వలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కులగణనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన యాప్‌లో 17 అంశాలను నిశితంగా పూర్తి చేయించాలన్నారు. 50 ఇళ్లకు నియమించిన వలంటీర్లు తమ పరిధిలోని ప్రతీ ఇంటిలో నివాసం ఉంటున్న వారి కులాలు, పిల్లలు, వారి చదువులు, ఇంటి విస్తీర్ణం, విద్యార్హతలు తదితర అంశాలను యాప్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. ఈవోఆర్డీ మురళీ బాపూజీ, పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లున్నారు.

బల్లికురవ: ప్రభుత్వం చేపట్టిన సాధికార ఆర్థిక కులగణన సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం కోరారు. బుధవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో కులగణనపై వైదన కొప్పరపాడు, ఎస్ఎల్ గుడిపాడు, వెలమవారిపాలెం, కూకట్లపల్లి, కొత్తూరు, సచివాలయాల్లోని సెక్రటరీలు, ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు, ఏఎన్‌యం, సర్వేయర్లకు, వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ నెల 27 నుంచి డిసెంబర్ 4 వరకు ఏ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎంత మంది ఉన్నారో గుర్తించటంతోపాటు వారి ఆర్థిక స్థితిగతులను నివేదికలో పొందుపరచాలన్నారు. మాస్టర్ ట్రైనీ శ్రీమన్నారాయణ మాట్లాడారు.

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన కుల గణన సర్వేని సిబ్బంది నిష్పక్షపాతంగా నిర్వహించాలని పర్చూరు ఎంపీడీఓ, మాస్టర్ ట్రైనర్ ప్రద్యుమ్నకుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించిన శిక్షణ తరగతిలో అవగాహన కల్పించారు. ఈఓపీఆర్డీ ఆర్. రమేష్‌బాబు, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ అశోక్ వర్ధన్

వేటపాలెం: కులగణన సర్వేలో గ్రామంలో ప్రతి ఇంటిని ప్రాతిపదికగా తీసుకొని ప్రతి ఇంటిలోని వ్యక్తిల పేర్లు నమోదు చేయాలని తహసీల్దార్ అశోక్ వర్ధన్ సూచించారు. స్థానిక ఐసీడీఎస్ సమావేశం హాల్లో కులగణనపై సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, కార్యదర్శులతో రెండో రోజు శిక్షణ బుధవారం నిర్వహించారు. డిసెంబర్ 10వ తేదీ నాటికి సర్వే పూర్తి పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ కె. నేతాజీ, సూపరెంటెండెంట్ శాస్త్రి, ఈఓపీఆర్‌డీ శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటు హక్కుపై అవగాహన


విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న వెంకట నారాయణ

పర్చూరు (చినగంజాం): స్థానిక డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట నారాయణ ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. బుధవారం పర్చూరు తహసీల్దార్ కె. సంధ్యశ్రీతో కలిసి ఎస్‌కేవీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు కోసం ఫారం 6లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆర్ఐ ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాల ఆవిష్కరణ


వలపర్లలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

మార్టూరు: వలపర్ల సచివాలయం 2 పరిధిలో బుధవారం ఏపీకి ముఖ్యమంత్రిగా వైఎస్ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. మా నమ్మకం నీవే జగనన్న కరపత్రాలను ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగురవేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కలేషవలి స్థానిక నాయకులు ప్రగడ రామారావు, మోహనరావు, సుధాకర్, బాబూ నాయక్, గర్నేపుడి రవిచంద్, మైల చిన్న నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ

## వినియోగదారుల హక్కులు తెలుసుకోండి

చీరాల టౌన్: వినియోగదారులకు ఉన్న హక్కులను గురించి విద్యార్థులు విధిగా అవగాహన కలిగి ఉండాలని మేలుకొలుపు కన్జూమర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి ఇమ్మానియేల్ సూచించారు. వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని జాండ్రపేట హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులకు వినియోగదారుల వ్యవహారాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. చక్కగా చదువుకుని జీవితానికి లక్ష్యాన్ని ఎంచుకుని రాణించేందుకు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, వినియోగ భారతి సంస్థ ప్రతినిధి మధిన్, రాఘవ ఉన్నారు.


గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

## పాస్టర్ల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయండి

చీరాల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో గురువారం చీరాల నియోజక వర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ బాపట్ల రీజనల్ చైర్మన్ పట్టెం డేవిడ్ మనోహర్ బుధవారం తెలిపారు. చీరాల మున్సిపల్ ఓఏటీలో జరిగే నియోజకవర్గ స్థాయి పాస్టర్ల ఆత్మీయ సమావేశానికి చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మేడిత జాన్సన్ హాజరవుతున్నారని తెలిపారు.

## 16 నుంచి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

చీరాల టౌన్: ఈపురుపాలెం పంచాయతీలోని స్ట్రయిట్ కట్ సమీపంలోని శ్రీ వీరహనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మాణం చేసిన 63 అడుగుల శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలను డిసెంబర్ 16 నుంచి 18 తేదీ వరకు నిర్వహిస్తున్నామని శ్రీ వీరహనుమాన్ సేవా సమితి ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. విఘ్నేశ్వరపూజ, పంచగవ్య ప్రాసన, అఖండ స్థాపన, వాస్తు హోమం, హోమాలు, గ్రామోత్సవం, ప్రతిష్ట అనంతరం అన్నప్రసాద వితరణ, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17వ తేదీ సాయంత్ర నాట్య విశారద కోకా విజయలక్ష్మీ శిష్య బృందంతో కూచిపూడి నాట్య ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**ప్రత్యేక పూజలు**

వేటపాలెం: పందిళ్లపల్లి గ్రామంలో రూ. 1.50 కోట్లుతో నిర్మించిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఆలయం ప్రాంగణలో తాటాకులతో పర్ణశాలను ఏర్పాటు చేసి వేదపండితులతో హోమాలు, పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం మణికంఠ స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, విమాన శిఖర కళం, జంట నాగులు, ఆదిత్యాది నవగ్రహ దేవ తామూర్తుల యంత్ర శిలా విగ్రహాలను ప్రతిష్టించనున్నారు.


వేటపాలెం: ప్రతిష్టకి సిద్ధంగా ఉంచిన స్వామి వారి విగ్రహాలు

## బాధితునికి ఎన్ఆర్ఐ చేయూత


గోవిందస్వామికి నగదు అందిస్తున్న సుబ్బారావు


చినగంజాం: కాలు జారిపడి విరిగి పోవడంతో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్న అనాథ వ్యక్తి ఏకుమళ్లై గోవింద స్వామిని వైద్య ఖర్చుల నిమిత్తం దాత ఆదుకున్నారు. వేటపాలెం మండలం పందిళ్లపల్లికి చెందిన ఎన్ఆర్ఐ పల్లపోలు శివరాం కుమారుడు వెంకట రమేష్ (యూఎస్ఏ) రూ. 5 వేలు కేటాయించగా.. బాధితునికి అదే గ్రామానికి చెందిన సుబ్బారావు బుధవారం నగదును అందించాడు.

## సస్యరక్షణతో తెగుళ్ల నివారణ


కొత్తపాలెంలో పంటలను పరిశీలిస్తున్న జిల్లా శాస్త్రవేత్తలు

పర్చూరు (చినగంజాం): పంటల్లో వచ్చే తెగుళ్ళు, పురుగులను సమగ్ర సస్య రక్షణ ద్వారా అరికటాట్లని జిల్లా శాస్త్ర వేత్తలు, వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. పర్చూరు మండలం కొత్తపాలెంలో ఆత్మ వారి సౌజన్యంతో పర్చూరు ఏడీఏ మోహనరావు అధ్యక్షతన బాపట్ల జిల్లా వనరుల కేంద్రం, ఏరువాక కేంద్రం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు రైతులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. వరి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వరిలో ఉల్లికోడు కనబడుతుందని దీని నివారణకు ఒక ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు10 కేజీలు లేదా ఫోరెట్ 10 జీ గుళికలు ఎకరానికి 5 కేజీలు వాడాలని చెప్పారు. క్లోరోఫైరిపాస్ 20 ఎకరానికి 500 మి.లీ పిచికారీ చేయాలని చెప్పారు. ఏరువాక సైంటిస్టు డాక్టర్ ఓబయ్య మాట్లాడుతూ మొక్కజొన్న కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ మినుము, శనగలో వచ్చు తెగుళ్ళు , పురుగుల గురించి వివరించారు. జిల్లా రిసోర్స్ సెంటర్ డీడీఏ విజయ నిర్మల మాట్లాడుతూ రబీ సీజన్‌లో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, మొక్కజొన్న, మినుము, పెసలు వేసుకోవాలని తెలిపారు. ఏడీఏ మోహనరావు మాట్లాడుతూ రబీలో ఇ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని తెలిపారు. వ్యవసాయాధికారి రామ్మోహనరావు శనగ విత్తనాలు విత్తనశుద్ధి చేసి చూపించారు. సర్పంచ్, వీఏఏలు హేమంత్, నాగబాబు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కాలేజీలో వర్క్‌షాప్


వర్క్‌షాప్‌లో ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

చీరాల అర్బన్: పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు వర్క్‌షాపు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సి.హెచ్ రమణమ్మ ప్రారంభించారు. విద్యార్థినులు పనికిరాని వాటర్‌బాటిల్స్, గ్లాస్ బాటిల్స్, ట్యూబ్‌లైట్లను తిరిగి ఎలా వినియోగించుకోవాలి, వాటిని అక్వేరియంలా వినియోగించడంపై వర్క్‌షాపు నిర్వహించి బుధవారం ప్రదర్శన నిర్వహించారు. జంతుశాస్త్ర విభాగాధిపతి ఎస్.అంకమ్మ, ఇ.రామరాజు, విద్యార్థినులు పాల్గొన్నారు.